కంపుకొడుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు


సెల్లార్‌లో నిలిచిన వర్షపునీరు, వ్యర్థపదార్థాలు


అహ్మదీబజార్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం


షెటర్ల ఎదుట ఉన్న చెత్తాచెదారం

- పేరుకుపోయిన చెత్తాచెదారం
- కరువైన అధికారుల పర్యవేక్షణ

నగరంలోని ఖలీల్‌వాడి, అహ్మద్‌బజార్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు కేటాయించకపోవడంతో నిర్మాణంలో ఉన్న ఖలీల్‌వాడి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అధ్వానంగా మారింది. పాములు, విష కీటకాలు సంచరిస్తుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అహ్మదీబజార్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో సెల్లార్‌లో వ్యర్థ పదార్థాలు వేయడం నీళ్లతో నిండిపోవడంతో కంపు కొడుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ మార్కెట్లో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పూర్తిచేయించి వ్యాపారులకు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ – నిజామాబాద్


ఖలీల్‌వాడిలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం


నిర్మించిన దుకాణాలు


పెరిగిన పిచ్చిమొక్కలు

మనో సంకల్పంతో వైకల్యాన్ని జయించాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్‌నాగారం: దివ్యాంగులు, మానసిక వికలాంగులు మనో సంకల్పంతో అంగవైకల్యాన్ని జయించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్తా అన్నారు. బుధవారం స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో న్యూ అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన వికలాంగుల బడి బాట కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. వికలాంగుల బడి బాట కార్యక్రమంతో అంగవైకల్యం ఉన్న విద్యార్థులలో, తల్లిదండ్రులలో మనో శక్తి పెంపొందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్నేహ సొసైటీని అభినందించారు. శరీరానికి ఉన్న అంగవైకల్యాన్ని మనో సంకల్పంతో జయించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు సదరం క్యాంపు ఏర్పాటు చేసి వారికి సర్టిఫికెట్ అందేల చూస్తానన్నారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ చైర్మన్ సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సీడీపీవో సౌందర్య, స్నేహ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీరేశం, బాబా గౌడ్, జీవన్ రావు, హుమేర బేగం తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా మోదీ పాలన


కేంద్ర పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తున్న స్వామి యాదవ్, నాయకులు

సుభాష్‌నగర్: దేశంలో పేదరికం నిర్మూలించి, భారతీయుల సర్వతోముఖాభివృద్ధి కోసం 11 ఏళ్లుగా ప్రధాని మోదీ నిర్విరామ కృషి చేస్తున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 48వ డివిజన్ ఎల్లమ్మతల్లి మండలంలో బీడీ ప్యాకింగ్ కార్మికులతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి స్వామి యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. స్వామి యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతమైన పథకాల ద్వారా సామాన్య ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడం కోసం కృషి చేస్తుందన్నారు. కేంద్ర పథకాల ద్వారా ఎంతోమంది కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరుతోందని, ప్రజలు మరింత అవగాహన పెంచుకుని అర్హత కలిగిన అన్ని పథకాలకు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మెట్టు విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు పడాల భూపతి, రాంచందర్, బంగారు శ్రీనివాస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి


ధర్పల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో బాలకృష్ణ

ధర్పల్లి: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకో వాలని ఎంపీడీవో బాలకృష్ణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. వన మహోత్సవానికి సిద్ధం కావాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని, డ్రైనేజీలను శుభ్రం చేయించాలన్నారు. జిల్లా మలేరియా అధికారి తుకారంరాథోడ్, మెడికల్ ఆఫీసర్లు మానిక, అరవింద్, మిషన్ భగీరథ డీఈ ధర్మేందర్, తహసీల్దార్ శాంత, ఎంపీవో రాజేశ్, పీఆర్ ఏఈ బాలాజీ, హౌసింగ్ ఏఈ అనూష, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బుజ్జి, సరిత, ఏపీవో వినోద, ఏపీఎం సునీత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం

నిజామాబాద్ లీగల్: వినియోగదారుల హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన వరల్డ్ కన్జ్యూమర్ రైట్స్ సంస్థ జిల్లా నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా రజనీష్ కిరాడ్, డిప్యూటీ చైర్మన్‌గా మలావత్ శంకర్, జనరల్ సెక్రటరీలుగా అమృతవర్ ప్రవీణ్ కుమార్, సోనీ పాటిల్ నియాకమం అయ్యారు. వినియోగదారుల హక్కుల పై అవగాహన కల్పించడం తమ సంస్థ విధి అని డిప్యూటీ చైర్మన్ మలావత్ శంకర్ అన్నారు.

యోగాతో ఏకాగ్రత పెరుగుతుంది



డిచ్‌పల్లి: ప్రతి రోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లలిత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యోగా వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. వారితో యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో యోగా ఇన్‌స్ట్రక్టర్ ఓం సాయి, ఫార్మాసిస్టు ధనలక్ష్మి, నవనీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా బంజారా సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక



జక్రాన్‌పల్లి: ఆలిండియా బంజారా సేవా సంఘం మండల కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ బాబు రామ్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంత్య నాయక్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. జక్రాన్‌పల్లి మండల అధ్యక్షుడిగా బానోత్ మోహన్, ప్రధాన కార్యదర్శిగా రామావత్ కైలాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షుడు కేతావత్ యాదగిరి, నాయక్ కిషన్ నాయక్, గంగాధర్, నూర్ సింగ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, వినోద్, సంఘం పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండు ఆర్‌ఎంపీ క్లినిక్‌లు సీజ్

నిజామాబాద్‌నాగారం: మోపాల్ మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రెండు ఆర్‌ఎంపీ క్లినిక్‌లను డీఎంహెచ్‌వో రాజ్యశ్రీ బుధవారం సీజ్ చేశారు. మోపాల్ మండలంలోని మంచిప్పలో శృతిసృజన పేరు మీద ఆర్‌ఎంపీ క్లినిక్, మెడికల్ షాపు నిర్వహిస్తున్నారు. తనిఖీలు చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా మందులు, ఇంజక్షన్లు ఉపయోగిస్తున్నట్లు తేలడంతో పరిశీలించి సీజ్ చేశారు. ఎస్సై, వైద్య శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

21న నర్సయ్య సంతాప సభ

నిజామాబాద్ సిటీ: అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు నాయక్‌వాడి నర్సయ్య సంతాప సభను ఈనెల 21న నిర్వహించనున్నట్లు ఏఐకేఎంఎస్ నాయకులు వేల్పూరు భూమయ్య తెలిపారు. బుధవారం జిల్లాకేంద్రంలోని అర్సపల్లిలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో బన్నీ, సాయిలు, గంగాధర్, నరసయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలి



నిజామాబాద్ రూరల్: విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలని మండల విద్యాధికారి సేవ్‌లా అన్నారు. బుధవారం మాధవనగర్‌లో బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించారు. చిన్నారుల తల్లితండ్రులకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

మోదీ పాలనతో సమాజంలో ఆర్థిక అసమానతలు



నిజామాబాద్ సిటీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలతో దేశంలో కార్మికవర్గంపై దాడి తీవ్రమైందని, దానిని ప్రతిఘటించేందుకు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్నాయనీ, సమాజంలో అసమానతలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు ఎస్వీ రమ, నూర్జహాన్, శంకర్ గౌడ్, జంగం గంగాధర్, నన్నేసాబ్ పాల్గొన్నారు.

చట్టాలు, భద్రత నియమాలపై అవగాహన



ఇందల్వాయి: మండలంలోని గన్నారం గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, భద్రతా నియమాలపై ఎస్సై సందీప్ బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే రాజ్యాంగం, చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని,సమాజంపై బాధ్యతతో మెలగాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వే చేపట్టి పట్టాలు ఇవ్వాలి



డిచ్‌పల్లి: కబ్జాలో ఉన్న పేదలకు భూములకు సంబంధించి రెవెన్యూ, అటవీ శాఖల సంయుక్త సర్వే నిర్వహించి పట్టా పాస్‌బుక్కులు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు చంద్రపు సాయాగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నడిపల్లి రైతు వేదికలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పలువురు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో సాహెబ్ హుస్సేన్, పుష్ప, మీనా, సుల్తానా, భాగ్య, పోషగౌడ్, బుచ్చన్న, సుమలత, సౌందర్య, సాయవ్వ, జమున, సుమారు 250 కుటుంబాల వారు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల టార్గెట్ పూర్తిచేయాలి

నిజామాబాద్ సిటీ: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సూచించారు. బుధవారం బల్దియా కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులుగా ఎంపికైనవారితో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. ముగ్గు పోసిన ఇళ్లకు వెంటనే జియో ట్యాగింగ్ చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ టౌన్ ప్రాజెక్టు అధికారి చిదుర రమేశ్, సూపరింటెండెంట్ రాకేశ్, ఏఈ పావని, ఇనాయత్, భూమేశ్, షాదుల్లా పాల్గొన్నారు.

లలితాదేవికి కోటి పుష్పార్చన



నిజామాబాద్‌రూరల్: నగరంలోని న్యాల్‌కల్ రోడ్‌లో ఉన్న శ్రీ లలితా దేవి ఆశ్రమాలయ 22వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అమ్మవారికి కోటి పుష్పార్చన నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో ఆలయం ప్రాంగణం మారుమ్రోగింది. ఆశ్రమాలయ ధర్మాధికారి రాజేంద్ర శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగరాజు, సభ్యులు కొమ్ము సుధాకర్, మోటూరి వెంకటేశం, శేఖర్ పాల్గొన్నారు.

నేటి చిత్రం



ఆదమరిస్తే అంతే సంగతులు

నిజామాబాద్ రూరల్: మాధవనగర్ ఆర్వోబీ వంతెన వద్ద మూడేళ్ల క్రితం కల్వర్టు ధ్వంసమైంది. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువైంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రాణనష్టం కలగక ముందే కల్వర్టును పునరుద్ధరించి మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– బిల్ల లింబాద్రి, బర్ధిపూర్ వాసి

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 నిజామాబాద్ రూరల్ - 97053 46541

ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల్లో జాప్యం


సిరికొండ సబ్ స్టేషన్ వద్ద చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు

సిరికొండ: మండలంలో ఖరీఫ్ సీజన్ పనులు ఊపందుకున్నాయి. బోరుబావుల్లో నీటి సౌకర్యం ఉన్న రైతులు వరి నాట్లను వేస్తున్నారు. మరి కొంతమంది నారుమడులను సిద్ధం చేసుకుంటున్నారు. వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో విద్యుత్ వినియోగం పెరిగింది. ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి కాలిపోతున్నాయి. వాటిని మరమ్మతులు చేపట్టడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నదాతలు వాపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం వల్ల వరి నారు మడికి నీరందించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోయి పది రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టడం లేదని, ట్రాన్స్‌కో అధికారులను అడిగితే ఈ రోజు రేపు అంటు దాటవేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.

విద్యారంగంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయండి

నిజామాబాద్‌అర్బన్: విద్యారంగంతోపాటు వివిధ శాఖల్లో ఉద్యోగులకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డిని కోరారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు నాయకులు పుష్పగుచ్ఛం అందజేశారు. సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మారుతి, జాతీయ నాయకుడు తెడ్డు గంగారాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాంపల్లి, సురేశ్, సహదేవ్, భూమన్న, గంగాధర్ ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నగేశ్‌రెడ్డి



కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వినయ్‌కృష్ణారెడ్డిని బుధవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేశ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సైన్స్ లేబరేటరీ ప్రారంభం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కసాబ్‌గల్లీలో అగస్త్య ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సైన్స్ లేబరేటరీని బుధవారం సౌత్ మండల విద్యాధికారి సాయిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమ్ ఆర్మీలో పలువురి చేరిక



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలో భీమ్ ఆర్మీ పార్టీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అజయ్ మదాలే ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో భీమ్‌ఆర్మీ బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా డొక్క రంజిత్‌ని నియమించారు. పలువురు యువకులు పార్టీలో చేరిన వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అశోక్ భాగ్యవన్ వినయ్, దయానంద్ సాలోంకె, సాయి శ్యామ్, దావలాత్ చక్రె, షేక్ హుస్సేన్, శేఖర్, రామ్, శ్రీను, విజయ్, మేరాజ్, అనిల్, సాయినాథ్, నర్సింగ్, ఓం,జుబైర్,విక్కీ,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	99,800	వెండి(కిలో)	1,11,000
22 క్యారెట్స్	91,205		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీర్నీసుకాయ	100	150	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	60	గోబిపువ్వు	40	60
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	60	100	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	చిక్కుడుకాయ	60	80

-సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1 తొలిప్రేమ-11.00,1.30,4.30,7.30, 10.30
స్క్రీన్-2 అందాల రాక్షసి-11.00, 4.30
హౌస్‌ఫుల్-5(హిందీ)-1.35, 7.30, 10.30
హౌస్‌ఫుల్-5(హిందీ)-1.35, 7.30, 10.30
స్క్రీన్-3 అందాల రాక్షసి-10.20
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 హౌటూట్రైన్ యువర్ డ్రాగన్ (3డీ)-11.00, 1.45, 4.30
హౌటూ ట్రైన్ యువర్ డ్రాగన్ (3డీ ఇంగ్లీష్)-7.15,10.00
స్క్రీన్-2 హౌస్‌ఫుల్-5(హిందీ)-10.10, 4.25
జాన్ విక్-5-1.40
జాన్ విక్-5(ఇంగ్లీష్)-7.55, 10.40
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-1.10
స్క్రీన్-3 ది హంటర్: చాప్టర్-1-11.10
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-1.50
జాన్‌విక్-5-4.20
హౌస్‌ఫుల్-5(హిందీ)-7.05, 10.35
పాడేరు 12 మైలు-8.00
స్క్రీన్-4 జాన్‌విక్-5-11.30
కట్టప్ప జడ్జిమెంట్-2.15 - పాప-4.50
అందాలరాక్షసి-7.35, 10.45
దేవి తొలిప్రేమ నటరాజ్ హౌస్‌ఫుల్-5 (హిందీ)

సంక్షిప్తం

ప్రైమ్ ద స్కూల్‌కు అనుమతి లేదు
నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఇస్లాంపూరలో ఉన్న ప్రైమ్ ద స్కూల్‌కు అనుమతి లేదని నార్త్ మండల విద్యాధికారి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు లేకుండా పాఠశాల కొనసాగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించవద్దన్నారు. అనుమతి ఉన్న పాఠశాలల్లో చేర్పించాలన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు క్షీరాభిషేకం
సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లిలో రైతు భరోసాను విడుదల చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. డీసీసీ కార్యదర్శి చందర్‌నాయక్, మాజీ సర్పంచ్ జితేందర్‌సింగ్, రాజారెడ్డి, శ్రీనివాస్, రవినాయక్, నందిలాల్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు సమాయత్తం కావాలి
నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు ఐఐటీ, నీట్ ఉన్నత స్థాయి విద్యా పోటీ పరీక్షలకు సమాయత్తం కావాలని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు.బుధవారం కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పరిస్థితులకు తగినట్లుగా మెలకువలు నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్ట వరి సాగుపై అవగాహన
జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో రైతు సంతోష్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మెట్ట వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. సిటీ గ్లోబల్ మార్కెట్ సహకారంతో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సంస్థ తరఫున మెట్ట వరి సాగు విధానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సనూత్న, సుస్మిత, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత
డిచ్‌పల్లి: మండలంలోని కమలాపూర్‌కు చెందిన స్వయం సహాయక మహిళా సంఘ సభ్యురాలు గణపురం గంగామణి ఇటీవల మృతి చెందారు. దీంతో బీమా ద్వారా మంజూరైన రూ.1,91,375 చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు డిచ్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ న్యాస రాజేశ్వర్, నాయకులు భూమయ్య, సాయిబాబా, పోషన్న, సుబ్బయ్య, శ్రీనివాస్, ఐకేపీ సీసీ హరీశ్, వీవో అనిత తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయి
డిచ్‌పల్లి: మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల వినియోగం మనిషి జీవితాన్ని నాశనం చేస్తాయని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డిచ్‌పల్లి సీఐ వినోద్‌రెడ్డి సూచించారు. బుధవారం రాంపూర్‌లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి ఎస్సై ఎండీ షరీఫ్, సిబ్బంది, కళాబృందం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..
జక్రాన్‌పల్లి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జక్రాన్‌పల్లి ఎస్సై మాలిక్ రెహమాన్ సూచించారు. బుధవారం మండలంలోని కలిగోట్‌లో గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం నేరమని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.